RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 38 | పేజీలు : 4 | ఆదివారం 9 ఆగస్టు 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-




నల్సార్ స్నాతకోత్సవానికి

## సీజేఐ వద్దు

- విద్యార్థుల నిరసన!
- నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ సూర్యకాంత్‌ను పిలవొద్దని విద్యార్థుల డిమాండ్
- దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి యాజమాన్యానికి లేఖ అందజేశారు
- నీట్ నిరసనలపై సీజేఐ చేసిన వ్యాఖ్యలే అభ్యంతరాలకు కారణంగా వెల్లడి
- ఇటీవలే ముంబై టిస్‌లోనూ ఇదే తరహా నిరసనలతో స్నాతకోత్సవం వాయిదా
- డిమాండ్ నెరవేరకపోతే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని విద్యార్థుల హెచ్చరిక

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది



- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'దూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం

లాటరీ పద్ధతిలోనే

# ఎంపిక!

## హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై శుభవార్త

- నేటితో ముగియనున్న దరఖాస్తులకు గడువు
- అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక
- అయితే లాటరీ పద్ధతిలోనే ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయం
- ఈ నెల 20వ తేదీన లాటరీ ప్రక్రియ




**హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ మేరకు అర్హులైనవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తోంది. ఈ నెల 10వ తేదీతో దరఖాస్తు ప్రక్రియ అనేది ముగియనుంది. మరో ఒక్కరోజే గడువు ఉండటంతో చివరి నిమిషంలో దరఖాస్తులు ఎక్కువగా వన్నాయి. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లను ఎలా కేటాయించాలనే దానిపై ప్రభుత్వం - మిగతా3లో

మౌలిక వసతులు, విద్య, వైద్యానికి

# పెద్దపీట



- జాతీయ జెండాతో పాటు మీ అజెండా ఉండాలి
- అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సీఎం పిలుపు
- జీవో నెంబర్ 3ను చట్టపరంగా కాపాడతామని ఆదివాసులకు భరోసా
- అరకు కాఫీ తరహాలో స్థానిక గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్
- ద్రౌపది ముర్ము స్ఫూర్తితో ఎదిగి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతకు ఉద్బోధ

**అమరావతి**

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం వేదికగా ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. దేశభక్తి అంటే కేవలం సరిహద్దుల్లో పోరాడటం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వృత్తిలో విజయం సాధించి, సమాజానికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అని ఉద్బోధించారు. ప్రతి ఒక్కరూ తమకంటూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభకు చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... గిరిజన సమాజానికి సమగ్ర అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక హామీలు ఇస్తూ, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. సాధారణ ఆదివాసీ కుటుంబంలో పుట్టి, అనేక కష్టాలను అధిగమించి, దేశ ప్రథమ పౌరురాలిగా అత్యున్నత శిఖరాలను అధిరోహించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని చంద్రబాబు అన్నారు. - మిగతా3లో

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ

- ఆక్టోపస్ బిల్డింగ్ వరకు క్యూలైన్లు
- తిరుమలలో కొనసాగుతున్న భక్తుల భారీ రద్దీ
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లు నిండి బయటకు చేరిన క్యూలైన్లు
- గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఆక్టోపస్ భవనం వరకు బారులు
- సర్వదర్శనానికి 20 నుంచి 24 గంటల నిరీక్షణ
- ఒక్కరోజే రూ.4.13 కోట్లుగా నమోదైన హుండీ ఆదాయం



నగరంలో వద్దు...

## గ్రామంలోనే ముద్దు

హైదరాబాద్‌లో 40 లక్షల ఓట్లు గల్లంతు?

ఓటర్ల జాబితా సర్వేతో భారీ మార్పులు!




- హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య
- సుమారు 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగింపు అంచనా
- సొంతూరిలో ఓటు హక్కుకే వలసదారుల మొగ్గు
- సనత్‌నగర్‌లో అత్యధికంగా 45శాతం ఓట్ల రద్దుకు అవకాశం
- ఆగస్టు 17న విడుదల కానున్న ముసాయిదా ఓటర్ల జాబితా



నిందితులను అరెస్ట్ చేశాం..

ప్రియాంక కుటుంబానికి

## న్యాయం చేస్తాం

- వైద్య విద్యార్థిని ప్రియాంక ప్రమాద ఘటనపై హోంమంత్రి అనిత ఆరా
- జిల్లా ఎస్పీతో మాట్లాడి దర్యాప్తు వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి
- బాధితురాలి తండ్రికి ఫోన్ చేసి ప్రభుత్వ అండపై భరోసా ఇచ్చారు
- నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని వెల్లడి

బోనాలకు ప్రభుత్వం సరైన

## ఏర్పాట్లు చేయలేదు



- బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్
- 'నాకు రాజకీయాలు ముఖ్యం కాదు.. సనాతన ధర్మమే ముఖ్యం
- నన్ను విమర్శించే అన్ని పార్టీలలో ఉన్న నాయకులు ఆలోచించండి
- హిందువులు నిధుల కోసం ప్రభుత్వం దగ్గర బిక్షం ఎత్తుకోవాల్సిన రోజు వచ్చింది

**హైదరాబాద్**

హైదరాబాద్: తెలంగాణ గౌరవానికి బోనాల పండుగ చాలా ప్రత్యేకమైనదని, అటువంటి బోనాల పండుగకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. లాల్ దర్వాజాలో సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బండి సంజయ్.. బోనాలకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాకు రాజకీయాలు ముఖ్యం కాదు.. సనాతన ధర్మమే ముఖ్యం. నన్ను విమర్శించే అన్ని పార్టీలలో ఉన్న - మిగతా3లో

ఆదివారం 9 ఆగస్టు 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## ఊడిపడ్డ ఉషమ్మ ...
## ఈ ఉనికి కోసమే కదమ్మా..!!

**మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ గోరంట్ల తెలుగు తమ్ముళ్లు.**

**ఉషమ్మ నీ చిట్టా విప్పితే అంతా అవినీతిమయమేనమ్మా.**

**రెండేళ్ల కాలంలో సవితమ్మ చేసిన అభివృద్ధి... నువ్వు ఐదేళ్లలో అయినా చేసావా.**

**మీ నోట దగా డీఎస్సీ... అంతా కుట్రపూరితమై.**

**గోరంట్ల టిడిపి కార్యాలయంలో మండిపడ్డ పార్టీ శ్రేణులు.**

**పాల్గొన్న టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరేష్.**

**గోరంట్ల ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం.**



రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల్లో ఉనికి కోల్పోతున్న నేపథ్యంలో తమ ఉనికిని చాటుకునేందుకు కాపాడుకునేందుకు కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు ఆధారాలు లేని ఆరోపణలతో వైసీపీ శ్రేణులు కాలం వెళ్ళబోతున్నారని గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గోరంట్ల మండలంలో ఆదివారం మాజీ మంత్రి పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ లో అక్రమాలు జరిగాయని చేపట్టిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ స్థానిక మంత్రి సవితమ్మ పై తీవ్ర వ్యక్తిగత ఆరోపణలు చేసిన నేపథ్యంలో స్థానిక దేశం పార్టీ శ్రేణులు ఆమె వ్యాఖ్యలను ఖండిస్తూ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హసకలల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, మండల సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, నాగే నాయక్, గిరిధర్ గౌడ్, అజంతుల్లా తదితరులు నేతృతంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉషశ్రీ చరణ్ మంత్రి సవితమ్మ పై ఆరోపణలు చేసే అర్హత లేదని అవినీతికి సంబంధించి ఏ ఒక్క ఆధారమైన మీ దగ్గర ఉందా అని ప్రశ్నించారు. మంత్రి పదవి చేపట్టి రెండేళ్ల కాలంలో కేవలం గోరంట్ల మండలం లో దాదాపు2 వేల కోట్ల దాకా నిధులు వెచ్చించినట్లు తెలిపారు. అమ్మ ఉషమ్మ నువ్వు మంత్రిగా ఉన్నప్పుడు నీ ఐదు సంవత్సరాల కాలంలో ఇన్ని నిధులు ఎప్పుడైనా తప్పు చేసావా నువ్వా అభివృద్ధి గురించి అవినీతి గురించి మాట్లాడేది, నీ గురించి కళ్యాణదుర్గంలో అడిగితే బాధితులు కథల కథలగా చెప్తారని అక్కడి నుంచి ఇక్కడికి ఊడిపడి ఎక్కడో కర్ణాటకలో స్థిరపడి ఉనికి కోసం రాజకీయం చేస్తున్నావు ఇది నీ భవిష్యత్తుకు మంచిది కాదు అంటూ మండల - మిగతా3లో

# అడవి తల్లి బిడ్డలు ఆదివాసీలు..!!





**.....గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి.ల**

**....సంకల్పంతో గిరిజనులు ఎదగాలి**

**....ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**....ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలి...**

**.... జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**....గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప**

**అనంతపురం, ఆగస్టు 9 : సీమ వార్త సాయంత్రం.**

గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, గిరిజనులు మంచి సంకల్పంతో అలాగే ఎదగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబం లోనితమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గిరిజన భవన్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఎస్టీ - మిగతా3లో




# మేం పవర్‌లోకి రాగానే .....
# మీరంతా మీ ఊర్లలోనే
# ఉండాలి..!!



**....గోరంట్ల లో....."డీ"SC పై మాటల తూటాలు..!!**

**.... మంత్రి సవితమ్మ పై గోరంట్ల నడి బొడ్డున... ఉషశ్రీ సంచలన ఆరోపణలు.**

**.... డీఎస్సీ ర్యాలీలో.... మంత్రి సవితమ్మ నే టార్గెట్ గా ఆరోపణలు.**

**కొందరు మా పార్టీలో పదవులు అనుభవించి...... ఇప్పుడు నీ చెంత చేరి మీ పార్టీలో పెత్తనం చేస్తున్నారు.**

**మేము అధికారంలోకి రాగానే ఏ ఒక్కరిని వదలం.. అలా అని ఏ ఒక్కరిని ఊరు వదలనీయం.**

**గోరంట్ల పట్టణంలో భారీ జన సమీకరణతో ర్యాలీ.**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, చరణ్ రెడ్డి.**

**గోరంట్ల ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం.**

గోరంట్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన డీఎస్సీ నిరసన కార్యక్రమాల్లో మంత్రి సవితమ్మ నే టార్గెట్ గా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా డీఎస్సీ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం గోరంట్ల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్ లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆమె ర్యాలీని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ ప్రచార రథం పై నుంచి ఆమె మాట్లాడుతూ సవిత సొంత ఆదాయం కోసం పాకులాడుతున్నావు ఇసుక, మద్యం వ్యాపారం, పెట్రోల్ వ్యాపారాలతో పాటు అనేక అక్రమాలకు పాల్పడుతున్నావు రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాగానే నీ అవినీతి పై విచారణ జరిపి ప్రజల ముందు దోషిగా నిలబెడతా అంటూ తీవ్ర స్థాయిలో మంత్రి సవితమ్మ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులను ఉంచి ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక సవితమ్మ చెందకు కొంతమంది స్వార్థపరులు చేరారని ఇక్కడ టిడిపి శ్రేణులకు వెన్నుపోటు పొడిచే విధంగా పెత్తనం చాలా ఇస్తున్నారని మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జోలికి వస్తే తాటతీస్తానని ఉషశ్రీ చరణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కర్ణాటక ప్రాంతం నుంచి అక్రమంగా పెట్రోల్, డీజిల్ రవాణా చేస్తుందని, ఇసుక మాఫియా లో వాటాలు ఉన్నాయని, మద్యం వ్యాపారంలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని ఇలా అనేక రకాలుగా ధనార్జన చేస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి నేడు తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కొంతమంది వ్యక్తులు కృతజ్ఞత మరిచారని - మిగతా3లో





# మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట

-మొదటిపేజీ తరువాయి

ఆమె స్ఫూర్తితో గిరిజన యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సూచించారు. జాతీయ జెండాతో పాటు మీ అజెండా కూడా ఉండాలని పిలుపునిచ్చారు.

"సంకల్పం బలంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. ద్రౌపది ముర్ము, అబ్దుల్ కలాం, బీఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్, నరేంద్ర మోదీ వంటి మహనీయులంతా సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. 'నేను ఏంటి? ఎలా ఎదగాలి? ఈ సమాజానికి, దేశానికి నేనేం ఇవ్వాలి?' అనే లక్ష్యంతో పనిచేయాలి. మీ విజయం దేశ విజయమవుతుంది.." అని ఆయన పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని వ్యాపింపజేసేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు 'అనే నేను' పేరుతో ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**గిరిజన ఉత్పత్తులకు గ్లోబల్ బ్రాండింగ్.. అరకు కాఫీ ఒక సక్సెస్ స్టోరీ**

గిరిజన ప్రాంతాల్లోని ఆర్థిక స్వావలంబనపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. తాను 25 ఏళ్ల క్రితం ఒక చిరు ప్రయత్నంగా ప్రారంభించిన అరకు కాఫీ, నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతి గాంచడాన్ని ఆయన గుర్తుచేశారు. "అరకు కాఫీకి నేనే పేరు పెట్టాను. దానిని మార్కెటింగ్ చేసి, ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆస్ట్రేలియా ప్రధాని వరకు బహుకరించి, గ్లోబల్ బ్రాండ్‌గా నిలబెట్టాను. ఇవాళ పారిస్‌లో కూడా అరకు కాఫీ స్టాళ్లు ఉన్నాయి" అని గర్వంగా ప్రకటించారు.

ఇదే స్ఫూర్తితో సీతంపేట పసుపు, రంపచోడవరం రబ్బర్, పార్వతీపురం పైనాపిల్, తేనె, తాటిబెల్లం వంటి స్థానిక ఉత్పత్తులకు విలువ జోడించి, బ్రాండింగ్ చేసి, మార్కెటింగ్ చేసే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

గిరిజన ప్రాంతాల్లోని రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సంస్థలతో 19 అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.

**మౌలిక వసతులు, విద్య, వైద్యానికి పెద్దపీట**

గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి నాలుగు కీలక రంగాలపై దృష్టి పెడుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, ఆదాయ మార్గాల పెంపునకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతులు: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో 2,336 గిరిజన ఆవాసాలకు మిషన్ మోడ్‌లో రోడ్ కనెక్టివిటీ కల్పిస్తామన్నారు. 'జల్ జీవన్ మిషన్' కింద 2027 డిసెంబర్ నాటికి ప్రతి గిరిజన ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాలకు సైతం టెలికాం కనెక్టివిటీ అందించి, డోలీ మోతలు లేని సమాజాన్ని నిర్మిస్తామన్నారు. విద్య: 'తల్లికి వందనం' కింద 4.92 లక్షల మంది గిరిజన విద్యార్థులకు రూ.650 కోట్లు అందించామని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. విశాఖలోని మేకవారిపాలెంలో 600 మంది విద్యార్థులతో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేసి, ఐఐటీ వంటి జాతీయ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఏటా కనీసం 100 మంది గిరిజన విద్యార్థులు జాతీయ స్థాయి సంస్థల్లో సీట్లు సాధించడమే లక్ష్యమన్నారు. వైద్యం: పాడేరులో మెడికల్ కాలేజీతో పాటు పార్వతీపురం, రంపచోడవరం, శ్రీశైలం వంటి ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మిస్తామన్నారు. 'సంజీవిని' ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేస్తామని, సికిల్ సెల్ అనీమియా బాధితులకు రూ.10,000 పింఛను అందిస్తూ, వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తామని ప్రకటించారు.

**జీవో నెంబర్ 3 పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు స్థానికులకే దక్కాలనే ఆశయంతో ఎన్టీఆర్ హయాంలో పురుడుపోసుకుని, తాను 2000 సంవత్సరంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ 3ను కాపాడతామని చంద్రబాబు స్పష్టమైన హామీ ఇచ్చారు. సుప్రీంకోర్టులో ఈ జీవోను కొట్టివేయడానికి గత ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. "ఈ జీవోను చట్టపరంగా, రాజ్యాంగబద్ధంగా నిలబడేలా పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తాం. ఆదివాసుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఆవేశంతో కాకుండా ఆలోచనతో, అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని దీనిపై ముందుకు వెళతాం" అని భరోసా ఇచ్చారు.

గిరిజన ప్రాంతాలను కేవలం వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా, అపార అవకాశాలున్న ప్రాంతాలుగా చూస్తున్నామని, అక్కడి పచ్చదనం, స్వచ్ఛమైన వాతావరణాన్ని ఉపయోగించుకుని టూరిజం హబ్‌లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి గిరిజన ఇల్లు 'అతిథి గృహం'గా మారాలని, తద్వారా ప్రపంచానికి ఆతిథ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఒక చెట్టు నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి 'వికసిత్ భారత్', 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను సాధించడంలో ఆదివాసీలు కీలక పాత్ర పోషించాలని, వారి సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## లాటరీ పద్ధతిలోనే ఎంపిక!

-మొదటిపేజీ తరువాయి



ఒక నిర్ణయానికి వచ్చింది. అదే లాటరీ విధానం. దరఖాస్తుల పరిశీలన, అర్హతలను నిర్ధారించిన అనంతరం లబ్దిదారులను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత లాటరీ ప్రక్రియ చేపట్టి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నారు. ఇప్పటికే ఈ ప్రక్రియకు సంబంధించి నిబంధనలను అధికారుల రూపొందించారు. ఈ నెల 20వ తేదీన లాటరీ ప్రక్రియ చేపట్టాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కేవలం అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు పారదర్శకంగా చేపట్టేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోనున్నారు. హైదరాబాద్ పరిధిలోని 16 నియోజకవర్గాల్లో తొలి విడతలో 7,340 ఇళ్లను కేటాయించనున్నారు. వీటి కోసం శనివారం వరకు 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ విషయాన్ని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మ్ వి.పి గౌతమ్ ప్రకటించారు. ఆగస్ట్ 10 వరకు సమయం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. ఇళ్లను కేటాయించిన తర్వాత ఏడాదిలోగా పూర్తి చేసిన లబ్దిదారులకు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇక ఇళ్లు మంజూరు కానివారికి దరఖాస్తు ఫీజు కింద వసూలు చేసిన రూ.10 వేలు రీఫండ్ చేయనున్నారు.

**నియోజకవర్గాల వారీగా దరఖాస్తు వివరాలు**

కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి అత్యధికంగా 5233 దరఖాస్తులు రాగా.. ఖైరతాబాద్ నుంచి 4394, కుత్బుల్లాపూర్ నుంచి 4121, నాంపల్లి నుంచి 3613, మలక్ పేట నుంచి 2846, శేరిలింగంపల్లి నుంచి 2530, అంబర్‌పేట నుంచి 2357, కార్వాన్ నుంచి 1574, రాజేంద్రనగర్ నుంచి 1496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నుంచి 1374, మేడ్చల్ నుంచి 1153, బహదూర్ పుర నుంచి 1135, సనత్ నగర్ నుంచి 1046, మల్కాజ్‌గిరి గిరి నుంచి 1033 దరఖాస్తులు వచ్చాయి. తొలి విడతలో మంజూరు చేయనున్న ఇళ్ల కంటే దరఖాస్తుల సంఖ్య నాలుగున్నర రేట్లు ఎక్కువగా ఉంది. దీంతో లాటరీ ద్వారా ఎవరికి వస్తాయనేది ఆసక్తికరంగా మారింది. సందేహాల కోసం 040-24603572 నెంబర్‌ను సంప్రదించవచ్చని అధికారులు స్పష్టం చేశారు. కాగా హైదరాబాద్‌లో మొత్తం లక్ష మందికి ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలను ఇప్పటికే గుర్తించారు. ఈ స్థలాల్లో భవన సముదాయాలను నిర్మించి లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు.

## విద్యే ఆయుధంగా ఆదివాసిలు పెరగాలి..!!

**..... జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు**

**.... పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిటీ జిల్లా మెంబర్ దేవరకొండ ఉమా శంకర్.**





**పుట్టపర్తి, ఆగస్టు 9: సీమ వార్త సాయంత్రం.** ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు, అధికారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఆర్వో శ్రీ పాకాల కొండయ్య, ఆర్డీవో కుమారి పి. సువర్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటర్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, ఎన్. రవి నాయక్ రాష్ట్ర అధ్యక్షులు, బి. అంజినేయులు నాయక్ -- రాష్ట్ర అధ్యక్షులు, ఉమాశంకర్ సభ్యులు, హరిలాల్ నాయక్ -- రాష్ట్ర అధ్యక్షులు, గుజ్జల సురేష్ -- మాజీ సభ్యులు, గంగిలప్ప -- రాష్ట్ర అధ్యక్షులు, తో పాటు ఇతర గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు మరియు గిరిజన కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సంక్షేమ ఒ సాధికారత అధికారి కె. మోహన రామ్, అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, గిరిజన సంఘాల నాయకులు, గిరిజన ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

చారిత్రాత్మక క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య సంగ్రామానికి కొత్త శక్తిని అందించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఉద్యమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలు రాబోయే తరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని ప్రధాని పేర్కొన్నారు. ఆగస్టు విప్లవంలో పాల్గొన్న నేతలను, సమరయోధులను స్మరించుకుంటూ ప్రధాని మోదీ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. "మహాత్మా గాంధీ నాయకత్వ స్ఫూర్తితో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమం మన స్వాతంత్ర్య పోరాటానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చింది. వలస పాలన నుంచి విముక్తి పొందాలన్న మన ప్రజల అచంచల సంకల్పాన్ని ఇది ప్రతిబింబించింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న వారందరినీ స్మరించుకుంటున్నాను. వారి ధైర్యం ప్రతి భారతీయుడికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే" అని మోదీ తన సందేశంలో తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా క్విట్ ఇండియా ఉద్యమకారులకు నివాళులర్పించారు. ఈ ఉద్యమం దేశప్రజలందరినీ ఏకతాటిపైకి తెచ్చిందని, 'డూ ఆర్ డై' (చేయండి లేదా చావండి) అనే సంకల్పాన్ని, అద్వితీయమైన ధైర్యాన్ని వారిలో నింపిందని ఆయన గుర్తు చేసుకున్నారు. జాతి ప్రయోజనాలకు ప్రథమ స్థానం ఇస్తూ, స్వదేశీని ప్రోత్సహిస్తూ ఆత్మనిర్భర్, వికసిత భారత్ లక్ష్యాల కోసం పనిచేయడానికి ఈ రోజు స్ఫూర్తినివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సైతం ఉద్యమకారుల ధైర్యాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. 'డూ ఆర్ డై' నినాదంతో సమరయోధులు జాతీయ చైతన్యాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటానికి ఒక నిర్ణయాత్మక దిశను చూపారని ఆయన పేర్కొన్నారు. 1942 ఆగస్టు 8న బొంబాయిలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 'క్విట్ ఇండియా' తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత ఈ ఉద్యమం ప్రారంభమైంది. అప్పుడు మహాత్మా గాంధీ 'డూ ఆర్ డై' అనే చారిత్రాత్మక పిలుపునిచ్చారు. బ్రిటిష్ పాలన అంతం కావాలని డిమాండ్ చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం కఠినంగా అణిచివేసినప్పటికీ, దేశవ్యాప్తంగా నిరసనలు, సమ్మెలు వెల్లువెత్తాయి. భారత స్వాతంత్ర్య పోరాట తుది దశలో ఇది ఒక మహోద్యమంగా నిలిచింది

## మేం పవర్‌లోకి రాగానే ..... మీరంతా మీ ఊర్లలోనే ఉండాలి..!!

-మొదటిపేజీ తరువాయి

వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. గోరంట్ల మండలంలోని బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని బెదిరించి యూనివర్సిటీ సొంత డబ్బుతో బస్సు షెల్టర్లు కట్టిస్తున్నారని వాటికి మంత్రి ఫోటోలు తగిలించు కుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలను ఇబ్బంది పెడుతున్న టిడిపి నేతలు అప్పుడు ఊరు వదిలి వెళ్ళకుండా ఊర్లోనే ఉండాలని కోరుకుంటున్నానని ఆమె అన్నారు. గోరంట్ల పట్టణంలోని సాదిక్ లాడ్జ్ వద్ద నుంచి ప్రధాన వీధుల మీదుగా పట్టణ చివర విజయ్ కుమార్ పెట్రోల్ బంకు వద్ద వరకు భారీ జన సమీకరణతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

**గజమాలతో సన్మానించిన... పులేరు పంచాయతీ నేతలు...**

డీఎస్సీ అక్రమాలపై గోరంట్లలో చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ కు మండలంలోని పూలేరు పంచాయతీ కి చెందిన వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురాం రెడ్డి, గంపల రమణారెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, బూదిలి శ్రీనివాస్ రెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఫక్రుద్దీన్, మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకటరెడ్డి, రాణా ప్రతాప్ సింగ్, పులేరు సురేష్ రెడ్డి, ఎంపీపీ ప్రమీల మూర్తి,రాజారెడ్డి, బూదిలి మాజీ సర్పంచ్ అంజి, జీనం వాండ్ల పల్లి సాయి, శ్రీనివాసులు, డ్రైవర్ నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ సుభాహన్, తోటాల ఆరిఫ్, అతావుళ్ళ, శిరగంవాండ్ల పల్లి శివ, బాబావలి, టవునేపల్లి గంగాధర్, వెంకటరమణ పల్లి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఊడిపడ్డ ఉషమ్మ... ఈ ఉనికి కోసమే కదమ్మా..!!

-మొదటిపేజీ తరువాయి



కన్వీనర్ బాలకృష్ణ చౌదరి హితవు పలికారు. నా కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయంలో ఉందని నా కుటుంబం అంటే తెలుగుదేశం పార్టీ అని నాపై ఆరోపణలు చేసి అర్హత నీకు లేదని సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో గత పంచాయతీ ఎన్నిక ప్రచారంలో ఉన్నట్లుగా కుట్రపూరితంగా ఆరోపణలు రావడం తో అనంతరం అవి నిరూపణ కాకపోవడంతో తిరిగి నిధుల్లో చేరానని అది కూడా తెలియని నీవు నన్ను విమర్శించడం సరైంది కాదని నేను స్టార్ట్ చేస్తే నువ్వు తట్టుకోలేవని నాగే నాయక్ తీవ్ర స్థాయిలో ఆమెను హెచ్చరించారు. అనంతరం స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ మాట్లాడుతూ గోరంట్ల మండల వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి జరిగిందని ఉంటే బహిరంగ సవాలు రావాలని ఆయన సవాలు విసిరారు. కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాసులు, ఆగిశం నాగరాజు,డైరెక్టర్ నబీ రసూల్, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మందలపల్లి గంగాధర్, వాల్మీకి సోమశేఖర్,డీలర్ రమేష్ మల్లేష్, ప్రతాప్ చౌదరి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్సార్ స్నాతకోత్సవానికి సీజేఐ వద్దు..

హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా స్నాతకోత్సవానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు నిరసన గళం విప్పారు. ఈ మేరకు దాదాపు 450 మంది విద్యార్థులు సంతకాలు చేసి విశ్వవిద్యాలయ యాజమాన్యానికి ఒక లేఖ రాశారు. ఈ పరిణామం తెలంగాణ న్యాయ విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, 2026 బ్యాచ్ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించే ప్రతిపాదనను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఢిల్లీలో జరిగిన నీట్ నిరసనలపై సుప్రీంకోర్టులో జూలై 22న జరిగిన విచారణ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం చేసిన వ్యాఖ్యలే ఈ నిరసనకు ప్రధాన కారణం. ఆ రోజు విచారణ సందర్భంగా, నిరసనకారులపై పోలీసుల చర్యకు సంబంధించిన వీడియోలపై సుమోటో విచారణ చేపట్టడానికి ధర్మాసనం నిరాకరించింది. ఈ క్రమంలో సీజేఐ, "వీడియోలు చూసే ఆసక్తి మాకు లేదు," "మా సమయాన్ని, మీ సమయాన్ని వృథా చేయకండి" వంటి వ్యాఖ్యలు చేశారని విద్యార్థులు తమ లేఖలో పేర్కొన్నారు. సీజేఐ వ్యాఖ్యలు అసంబద్ధంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని, అందుకే ఆయనను స్నాతకోత్సవానికి పిలవరాదని వారు డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్‌కు మద్దతుగా విద్యార్థులు ఇప్పటికే ఒక పూట భోజనం చేయకుండా నిరసన తెలిపారు. తమ అభ్యర్థనను యాజమాన్యం పట్టించుకోకపోతే, వారం రోజుల నోటీసు ఇచ్చి ఆందోళనలు మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అయితే, నల్సార్ యాజమాన్యం స్నాతకోత్సవం తేదీని గానీ, ముఖ్య అతిథిని గానీ అధికారికంగా ఇంకా ప్రకటించలేదు. కానీ, ప్రతి ఏటా సీజేఐని స్నాతకోత్సవానికి ఆహ్వానించడం నల్సార్‌లో ఒక సంప్రదాయంగా వస్తోంది. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విద్యార్థుల నిరసనను ఎదుర్కోవడం ఇది రెండోసారి. ఈ నెల మొదట్లో ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్‌లో జరగాల్సిన 86వ స్నాతకోత్సవానికి కూడా ఆయనే ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే, ఎస్ఎఫ్ఐ అనుబంధ విద్యార్థులు నిరసన తెలిపే అవకాశం ఉందన్న ఇంటెలిజెన్స్ సమాచారంతో ఆ కార్యక్రమాన్ని చివరి నిమిషంలో వాయిదా వేశారు. ఇప్పుడు టిస్ తర్వాత నల్సార్‌లోనూ అదే పరిస్థితి పునరావృతం కావడం గమనార్హం. విద్యార్థుల లేఖతో నల్సార్ యాజమాన్యం ఇప్పుడు ఇరకాటంలో పడింది.

## తిరుమలలో విపరీతమైన భక్తుల రద్దీ..

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో కొండపై విపరీతమైన రద్దీ నెలకొంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయటకు విస్తరించాయి. గోగర్భం డ్యామ్ సర్కిల్ సమీపంలోని ఆక్టోపస్ భవనం వరకు భక్తులు కిలోమీటర్ల మేర బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి సుమారు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు. నిన్న (ఆగస్టు 8) మొత్తం 87,658 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 40,606 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.13 కోట్లుగా నమోదైంది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు 4.15 లక్షల లడ్డూలను విక్రయించగా, 3.09 లక్షల మందికి అన్నప్రసాదం అందించారు. వారాంతం కావడంతో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగినట్లు తెలుస్తోంది. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు టీటీడీ అధికారులు తాగునీరు, ఆహారం వంటి సౌకర్యాలు కల్పిస్తూ రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నాలు చేస్తున్నారు. భారీ రద్దీ నేపథ్యంలో, తిరుమలకు వచ్చే భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది.

## నిందితులను అరెస్ట్ చేశాం.. ప్రియాంక కుటుంబానికి న్యాయం చేస్తాం

వైద్య విద్యార్థిని ప్రియాంకను కారుతో ఢీకొట్టిన ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. ఈ కేసుకు సంబంధించి జిల్లా ఎస్పీతో ఆమె ఫోన్‌లో మాట్లాడి దర్యాప్తు పురోగతి, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. అనంతరం మంత్రి అనిత.. బాధితురాలు ప్రియాంక తండ్రి వెంకటేశ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఆయనకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించారని, నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తును వేగవంతం చేసి, చట్టప్రకారం దోషులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని స్పష్టం చేశారు. ప్రియాంక కుటుంబానికి న్యాయం జరిగేలా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని హోంమంత్రి పునరుద్ఘాటించారు.

## నగరంలో వద్దు... గ్రామంలోనే ముద్దు

రాజధాని హైదరాబాద్ నగరంలో ఓటర్ల సంఖ్యలో భారీ మార్పులు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సర్వే కారణంగా గ్రేటర్ పరిధిలో ఏకంగా 40 లక్షల ఓట్లు జాబితా నుంచి తొలగిపోయే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. రేపటితో ఈ సర్వే కార్యక్రమం ముగియనుండగా, నిన్నటి వరకు ఉన్న సమాచారం ప్రకారం రాజధానిలోని మూడు జిల్లాల పరిధిలో ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 1.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో దాదాపు మూడో వంతు ఓట్లు రద్దయ్యే సూచనలు కనిపిస్తుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ సెలవులు ఉన్నప్పటికీ ఆది, సోమవారాల్లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్ఓ) నుంచి ఉన్నతాధికారుల వరకు విధుల్లోనే ఉంటారని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించని ఓటర్లు ఎవరైనా ఉంటే వెంటనే అందజేయాలని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పూర్తి చేసి, ఈ నెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించేందుకు అధికారులు వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

**సనత్‌నగర్‌లో సగానికి పైగా ఓట్లు రద్దు!**

ఓట్ల తొలగింపు ప్రభావం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇది అత్యధికంగా ఉంది. ముఖ్యంగా సనత్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,030 ఓట్లు ఉండగా, వాటిలో ఏకంగా 1.16 లక్షల ఓట్లు (45.68%) రద్దయ్యే అవకాశం ఉందని అంచనా. అదేవిధంగా జూబ్లీహిల్స్‌లో 44.21%, ఎల్బీనగర్‌లో 42.19%, ఉప్పల్‌లో 40.05%, మహేశ్వరంలో 40.03% ఓట్లు జాబితా నుంచి తొలగిపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యల్పంగా ఇబ్రహీంపట్నంలో 21.43% ఓట్లు రద్దయ్యే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో ఈ సంఖ్యల్లో స్వల్ప మార్పులు మాత్రమే ఉండొచ్చని భావిస్తున్నారు.

**ఓట్ల తొలగింపునకు కారణాలేంటి?**

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఉపాధి, ఇతర అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది హైదరాబాద్‌కు వలస వస్తుంటారు. ఇక్కడే స్థిరపడి ఓటరుగా నమోదు చేసుకుంటారు. అయితే, ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఓటరు సర్వే జరుగుతున్న నేపథ్యంలో.. సొంత ఊరితో పాటు హైదరాబాద్‌లోనూ ఓటు హక్కు ఉన్నవారు తమ ఓటును సొంతూరిలోనే కొనసాగించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీంతో నగరంలో ఎన్యుమరేషన్ ఫారాలను చాలామంది అధికారులకు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. ఇదే ఓట్ల సంఖ్య భారీగా తగ్గడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. మరోవైపు కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమకు ఇప్పటికీ ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని లక్షలాది మంది ఓటర్లు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారంతా ఆన్‌లైన్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. సోమవారం గడువు ముగిసిన తర్వాత తుది లెక్కలు తేలనుండగా, ఆగస్టు 17న వెలువడనున్న ముసాయిదా జాబితాపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## 'బోనాలకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదు'

-మొదటిపేజీ తరువాయి

నాయకులు ఆలోచించండి. హిందువులు నిధుల కోసం ప్రభుత్వం దగ్గర బిక్షం ఎత్తుకోవాల్సిన రోజు వచ్చింది. లాల్ దర్వాజా బోనాలకు ప్రభుత్వం కేవలం ఐదు లక్షల నిధులు మాత్రమే ఇచ్చింది. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భాగ్యలక్ష్మి

సీమ వార్త సాయంకాలం
ఆదివారం
9 ఆగస్టు 2026

# జిల్లా రక్షణ బాధ్యతలో లక్ష్మణుడు.

## .....మెగా యూత్ ఫోర్స్ జిల్లా కో కన్వీనర్ గా లక్ష్మణ కుటాల , కదిరి కన్వీనర్ గా దాసరి కార్తీక్ నియామకం.





**గోరంట్ల ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం.** కోట్లాది మంది అభిమానుల ఆరాధ్య దైవం పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారి సేవా స్ఫూర్తిగా పలు సేవా కార్యక్రమాలను గుర్తించి నేడు అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కో కన్వీనర్ గా కదిరి నియోజక వర్గం కన్వీనర్ గా దాసరి కార్తీక్ గారిని మెగా యూత్ ఫోర్స్ సంస్థ ప్రతినిధులు నియామక పత్రాలను అందించారు.మెగా ఫ్యామిలీ కోసం మరింత శ్రమించి వారి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రేమే లక్ష్యం సేవే మార్గం న్నట్లుగా కృషి చెయ్యాలని ఉమ్మడి అనంతపురం జిల్లా మెగా యూత్ ఫోర్స్ ప్రతిందులు ఆకాంక్షించారు.తమపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన శ్రీ కొణిదెల సుస్మిత గారికి , జాతీయ కన్వీనర్ ఏడిద బాబీ గారికి మరియు జిల్లా కన్వీనర్ ఇమామ్ హుస్సేన్ , రాయలసీమ కన్వీనర్ చక్రి , జిల్లా జాయింట్ కన్వీనర్ బోయగడ్డ బ్రహ్మయ్య మరియు రాష్ట్ర , జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో మెగా ఫ్యామిలీ పేరుతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లక్ష్మణ , కార్తీక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్వచ్ ఆంధ్ర డైరెక్టర్ అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవాని రవి కుమార్ ,సీనియర్ అభిమానులు అంగడి చలపతి , కాయగూరల లక్ష్మీ ప్రసాద్ , చంద్రమౌళి జిల్లా , నియోజక వర్గ కమిటీ కన్వీనర్లకు తమ అనుభవాలను తెలుపుతూ నియామక పత్రాలను అందించారు.

## అడవి తల్లి బిడ్డలు ఆదివాసీలు..!!

-మొదటిపేజీ తరువాయి

కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు. అలాగే వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి సంఘాల ప్రతినిధులు, గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పలువురు గిరిజన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 1994 "సం" డిసెంబర్ 23న ఆదివాసుల హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన నిర్వహించాలని ఐక్యరాజ్యసమితిలోని మానవ హక్కుల మరియు రక్షణ సబ్ కమిషన్ తీర్మానించి ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ పర్యావరణం అభివృద్ధి విద్యా మరియు వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ ముఖ్య ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు అనేకసంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న నేపథ్యంలో అర్హులందరూ వాటిని ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారని వేచిచూడకుండా ఒక సంకల్పంతో గిరిజనులు ఎదగాలని అన్నారు. తమ పిల్లలను మంచి విద్య బోధనలు నేర్పించి వారు ఉన్నత స్థాయికి వెళ్లడానికి దోహదపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య, ఆహారం, దుస్తులు తదితర సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన గిరిజన సమాజం అర్జీలసమస్యలను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు. అలాగే ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో ఆయా గిరిజన ప్రాంతాల గ్రామాలలో ఉత్సవ వేడుకలు జరిగినప్పుడు గ్రామ దేవత సమక్షంలో బాల్య వివాహాలు జరిపించమని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞను పూనుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా గిరిజనలు అంటే ఒక ప్రత్యేక భావన ఉంటుందని, వారందరికీ కూడా ప్రత్యేకమైన కట్టుబాట్లు, ఆచారాలు, అలవాట్లు ఉంటాయని, ఇక్కడున్న వారందరికీ ఒక ప్రత్యేకత ఉంటుందని, మీరు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించిన మీతో పాటు మీ సాంప్రదాయాలను కట్టుబాట్లను ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చదువుతున్న పిల్లలు ఎంతమంది ఉన్నా వారందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15000 మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అలాగే గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్, ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అవసరాలను గుర్తించి గిరిజన ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీతో మరియు 10 ఎకరాల్లోపు ఉన్న ఇతర రైతులకు 90% రాయితీతో ఏపీఎంఐపి ద్వారా సూక్ష్మ సేద్య పరికరాల మంజూరు చేస్తున్నదని చిన్న, సన్న కారు పెద్ద కారు రైతులకు 50 శాతం రాయితీతో స్ప్రింకర్లను అందిస్తున్నట్లు తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగాయని అర్హులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పథకం అమలవుతున్నదని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం, ప్రకృతి వ్యవసాయం, ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన పెంపొందించుకొని లబ్ధి పొందాలని సూచించారు.

నిరుద్యోగులైన బి.ఈ.డి, టిటిసి చేసిన గిరిజన యువతి యువకులకు ఉచితంగా డీఎస్సీ 2024 కోచింగ్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అటవీభూములు సాగులో ఉన్న గిరిజన రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు మంజూరు, గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆదివాసులు అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ప్రభుత్వ చట్టాల పైన గిరిజనులకు అవగాహన ఉండాలని ఆదివాసుల జీవన విధానం సమాజానికి ఆదర్శం కావాలని అలాగే సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలని తెలిపారు.ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి సంస్కృత పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వారి మాతృభాషలో సులభంగా అర్థమయ్యేలా బోధించి తద్వారా డ్రాపవుట్ రేట్ ను తగ్గించడం కోసం ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుని అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లాలో కూడా గౌరవ జిల్లా కలెక్టర్ గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు కొనియాడారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న గిరిజన ప్రజల అనేక సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన జిల్లా కలెక్టర్ వారి పనితీరు పట్ల అనేక సందర్భాల్లో ప్రశంసించారని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కలెక్టర్ కు గిరిజన ప్రజల తరఫున కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. గిరిజనులు విద్యాపరంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపడానికి ప్రోత్సహిస్తున్నదని, అర్హులకు ఉపకార వేతనాలు మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద గిరిజన రైతుల భూములకు ఏడాదికి పెట్టుబడి మంజూరు తద్వారా గిరిజన రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల వ్యక్తిగత ఆవాస స్థితిగతులను మెరుగుపరిచే దిశగా సంక్షేమ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**గిరిజన సమస్యలు పరిష్కరించాలని వినతి :.**

జిల్లాలోని గిరిజన తండాలు కాలనీలు , గురుకుల పాఠశాలలు, బాల బాలికల హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి ఖాళీలను భర్తీ చేయాలని, క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి ఆయా గ్రామాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సాంస్కృతిక గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ప్రిన్సిపాల్ లు మసూద్ వలి, ప్రవీణ్ కుమార్, కేశవ నాయక్, డివిఎంసి మెంబర్ పోలా మహేష్, సాకే వీరాంజనేయులు, మహేష్ నాయక్ బంజారా సంగ అధ్యక్షులు శివ శంకర్ నాయక్, అశ్వర్థ నాయక్, శ్రీమతి కావేటి ఉమా మహేశ్వరీ, సాకే ముసలయ్య, మల్లికార్జున నాయక్, ముత్యాలమ్మ, రవి కుమార్ నాయక్, పాల్యా రామాంజనేయులు నాయక్, రాజేష్ నాయక్, పామిడి రమేష్ నాయక్, సురేష్ నాయక్, సాకే గాయత్రి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

### పట్టించుకోని అధికారులు, ఇబ్బందుల్లో ప్రజలు



**మడకశిర ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం** నియోజకవర్గ పరిధిలోని ఆగలి మండల పరిధిలోని మధుడి ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఎగువ ప్రాంతం ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు రోడ్లపైనే నిలబడుతూ రోడ్లు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. .వర్షం వస్తే ఇండ్లలోకే నీరు చేరి పరిస్థితి కొల్లరప్ప ఇంటి నుండి ముద్ది గిరియప్ప ఇంటి వరకూ రోడ్డు మీదే మురికి నిరు చేరి మొత్తం బురద గా మారిపోయింది 3 నెలల నుండి ఇదే పరిస్తితి సమీపాన సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరంతా సిమెంట్ రోడ్డుపైనే నిలబడుతున్నదని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సిమెంటు రోడ్లు ఉన్న,వీధుల్లో చాలావరకు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని పరిస్థితి కారణంగా మురికి నీరు,వర్షం నీరు సిమెంటు రోడ్లపైనే నిలబడి ఉంటుందన్నారు. కొందరు మహిళలు వారి వారి ఇంటి సమీపాన మురికి నీరు రాకుండా మట్టితో అడ్డుకట్ట వేసుకోవడంతో మా ఇంటి దగ్గరే మురికి నీరు నిలిచిపోయిందన్నారు.దీంతో బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారుతోందని తమ ఇండ్లలోకి వెళ్లలేక పోతున్నామన్నారు. కొన్ని రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆ కాలనీ మహిళలు వాపోతున్నారు. దోమలు పందులు స్వైర విహారం చేసి ప్రజలు అనారోగ్య పాలవుతున్నామన్నారు. సిమెంటు రోడ్లపై మురికి నీరు నిలబడటం వలన పాచిపట్టి దానిపై నడిచే సందర్భంలో జారీ కిందపడి వయోవృద్ధులు, చిన్నారులు, వికలాంగులు పారదే పరిస్తితి లేకుండా పోయింది . కావున ఇప్పటికైనా ఉన్నతాధికారులైన స్పందించి సిమెంటు రోడ్డుపై ఉన్న మురికినీరు బయటికి వెళ్లేలా తగు చర్యలు తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని అధికారులకు మధుడి గ్రామం ఎస్సీ కాలనీ వాసులు మహిళలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జన్మదిన వేడుకలు

**మడకశిర ఆగస్టు 9 సీమ వార్త సాయంకాలం**



నియోజకవర్గ పరిధిలోని అగలిమండల తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి తినిపించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. మండల కన్వీనర్ తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు నందకుమార్, సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్ తదితరులు మాట్లాడుతూ ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతుడు ఆయురారోగ్యములతో నిండు నూరేళ్లు జీవించాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా కోరుకుంటు వారు తెలిపారు.

## శ్రీ సత్య సాయి జిల్లా రైతు సంఘం కమిటీ ఎన్నిక



**ఓబులదేవరచెరువు**

**(ఆగస్టు9)సీమవార్త:శ్రీ** సత్యసాయి జిల్లా రైతు సంఘం నూతన కమిటీ ఎంపిక ఆదివారం జరిగింది.గౌరవ మండల అధ్యక్షులుగా జి. రాజారెడ్డి అధ్యక్ష కార్యదర్శులుగా గంగూలప్ప,రామచంద్ర ఉపాధ్యక్షులుగా నాగరాజు,సహాయ కార్యదర్శిగా గంగరాజు ఎంపికయ్యారు. మండల కమిటీ సభ్యులుగా రమణమ్మ, వెంకటరమణ, దేవేంద్రప్ప,రామ్మోహన్, వీరప్ప,సాయి లీల, రామాంజనేయలు, రామచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నగిరి కాటమయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జిల్లాలో రైతు సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తో ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు.జిల్లా రైతు సంఘం కార్యదర్శి బెల్లం మహదేవ్,జిల్లా కన్వీనర్ లింగన్న,జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. చలపతి నాయుడులతో పాటు నాయకులు శ్రీనివాస్ రవికుమార్ వెంకటరమణ గంగాధర రామాంజనేయులు పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పరిస్థితుల పై రైతులకు సీ.సీ.డీ సూచనలు



**ధర్మవరం రూరల్ ఆగష్టు 09 సీమవార్త సాయంకాలం :** తిప్పేపల్లిలో రైతులకు ఎల్నీనో ప్రభావంపై సీసీడీ టీం లీడర్ కల్లుమడీ రవి, ఫీల్డ్ ఆఫీసర్ ఎం.రాయుడు అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వేరుశనగ తదితర పంటల్లో బెట్టను తట్టుకునేందుకు పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలన్నారు. రైతులు సంఘటితంగా పంటలను విక్రయించి దళారుల మోసాలను అరికట్టాలని సూచించారు.

## వైకాపా ఆధ్వర్యంలో జరుగు భారీ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**మడకశిర ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం** డీఎస్సీ2025 అభ్యర్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నిరుద్యోగ భృతిని అమలు చేయాలని విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణములో సోమవారం జరుగు భారీ ర్యాలీ , నిరసన జయప్రదం చేయాలని పట్టణ యువజన విభాగ అధ్యక్షులు ఎస్. బాబు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలోలి భారీ ర్యాలీ మరియు నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని సోమవారం ఉదయం 10 గంటలకు వైకాపా కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభించడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అన్నారు.

## వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ని కలిసిన వైఎస్ఆర్ సిపి నాయకులు



**మడకశిర ఆగస్టు 9 సీమ వార్త** నియోజకవర్గం లోని వైకాపా సీనియర్ నాయకులు సురంగాల నాగరాజు కుమారుడు రాజశేఖర్ వివాహానికి వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషా చరణ శ్రీని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, టౌన్ కన్వీనర్ ఓం కుమార్, పట్టణ కార్యదర్శి నాగరాజు, పెనుగొండ పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## కోలికపూడి శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు



**మడకశిర ఆగస్టు 9 సీమ వార్త సాయంత్రం** హైదరాబాదులోని గణేష్ నగర్ లో వెలసి ఉన్న పోచమ్మ తల్లి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాధవి పుత్రిక సాయి అక్షర కుటుంబ సభ్యుల పేరిట గోత్రనామాలతో ప్రత్యేక పూజ చేయించిన శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి పాలక మండలి సభ్యులు శ్రీమతి పార్వతీ హుస్సేన్. మా ఎమ్మెల్యే శ్రీనివాస్ ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సకల సౌకర్యాలతో జీవించాలని పోచమ్మ తల్లి, బెజవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామినీ ఆ దేవా దేవుని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రార్థిస్తూ ఎమ్మెల్యే కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు.

## ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ లో వ్యక్తి మృతి



**ధర్మవరం రూరల్ ఆగష్టు 09 సీమవార్త సాయంకాలం :** ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ లో శనివారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తిని పుట్టపర్తి డిపోకు చెందిన బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.వన్ టౌన్ సీఐ రెడ్డిప్ప మాట్లాడుతూ.. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచామన్నారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే 94407968331 నంబర్ కు సమాచారం అందించాలని కోరారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881